మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 13 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 8

# ఉప ముఖ్యమంత్రి పవన్ తో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భేటీ

○ డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి జిల్లా అధికారులకు ఫోన్లు



**హిందూపురంటౌన్ ఫిబ్రవరి12 మనంన్యూస్ :** శాసనసభ సమావేశాలకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గురువారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు మంత్రులను సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎంతో సమావేశమైన నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పంచాయతీరాజ్ అటవీ శాఖ నుంచి నిధులు అధికంగా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా సురప్పకుంటలో ఏకో పార్క్ అభివృద్ధికి నిధులు త్వరగా

మిగతా 2లో

# రెవెన్యూ రికార్డులు పారదర్శకంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయం

➲ గ్రామసభలో కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టం ➲ భూ సమస్యలకు తక్షణ పరిష్కార ఆదేశం







**నల్లచెరువు ఫిబ్రవరి 12 మనంన్యూస్ :** ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం1లో తహసీల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వైవిఎస్ శర్మ కూడా హాజరయ్యారు.గ్రామసభలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు భూ వివాదాలు, పట్టాదార్ పాస్‌బుక్స్ సమస్యలు, మిగులు భూములు, ఆన్‌లైన్ రికార్డుల లోపాలు, వారసత్వ నమోదు ఆలస్యం తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును స్వయంగా విన్న కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నిస్తూ తక్షణ పరిష్కారానికి గడువులు విధించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామసభల ద్వారానే సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. భూ రికార్డుల్లో అవకతవకలకు తావులేకుండా డిజిటల్ సంస్కరణలు చేపట్టామని, ప్రతి రైతు తన భూమి వివరాలను సచివాలయాల్లో సులభంగా పరిశీలించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భూ వివాదాలు పెండింగ్‌లో ఉండకుండా మండల స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భూమి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే కేవలం రూ.100తో, అంతకుమించిన విలువ గల భూములకు రూ.1000తో రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను నిర్లక్ష్యం చేయడం సహించబోమని హెచ్చరించారు. ఆర్డీవో వైవిఎస్ శర్మ భూ వివాదాల పరిష్కారంలో సమన్వయం, వేగం కీలకమని పేర్కొన్నారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూ సమస్యలు, మ్యూటేషన్ దరఖాస్తులు,

మిగతా 5లో

# హైదరాబాద్ స్కూల్ తొమ్మిదేళ్ల విజయ భేరి



- ఘనంగా తిమ్మిది సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు
- వేల సంఖ్యలో తరలివచ్చిన రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు
- జాతరను తలపించిన స్కూల్ క్యాంపస్, టయోటా షోరూం ఎదురుగా ఉన్న మైదానం

*అనంతపురం నగరం హైదరాబాద్ హైవే టయోటా షోరూం ఎదురుగా ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయిన 'హైదరాబాదు ఇంగ్లీష్ మీడియం స్కూల్' తొమ్మిదవ వార్షికోత్సవం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం డి.ఎస్.పి వల్లూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. సింగనమల సిఐ కౌలుట్లయ్య, అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్ అతిథులుగా విచ్చేశారు. అతిథులకు, జిల్లా ప్రముఖులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీఈఓ ప్రతాపరెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ, ప్రిన్సిపాల్ ఉమా సాదర స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. క్రమశిక్షణ అదుపు తప్పకుండా పాఠశాల యాజమాన్యం బౌన్సర్లతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.*





గార్లదిన్నె మనం న్యూస్ :



మిగతా 2లో

# నాకు సీటు ముఖ్యంకాదు.. ఎన్నికలలో వచ్చే భారీ మెజార్టీని ముఖ్యం

➦ తలారి, రంగయ్య ➦ భవిష్యత్తులోను నేనే భారీ మెజారిటీయే మన లక్ష్యం



**కుందుర్పి, ఫిబ్రవరి 12, మనంన్యూస్ ;** ప్రస్తుతమే కాదు భవిష్యత్తులోనూ నేనే భారీ మెజారిటీయే మన లక్ష్యం ఆ దిశగా మనమందరం ముందుకు పయనించాలని, అనంత మాజీ యం,పి, వైయస్ఆర్‌సీపీ, కళ్యాణదుర్గం, సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు.గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు కళ్యాణదుర్గం నియోజకవర్గంపై ఉన్నాయని, ప్రస్తుతమే కాదు, భవిష్యత్తులో



కూడా నేనే ఉంటా నని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైయ స్సార్ సిపి,సమన్వయకర్త, తలారి, రంగయ్య స్పష్టం చేశారు. కుందుర్పి మండలం బసాపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూతనకు సీటు ముఖ్యం కాదని, రాబోయే ఎన్నికల్లో వచ్చే భారీ మెజార్టీయే ముఖ్యమని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈనేపథ్యంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి

మిగతా 5లో

# అభివృద్ధికి మాట ఇచ్చాం...చేసి చూపిస్తున్నాం

- 3 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కూటమి నేతలు
- గోరంట్ల మండలంలో మట్టి రోడ్లు లేకుండా చేస్తాం
- మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి

**గోరంట్ల ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం అని, హామీల్లో ఇవ్వనివి కూడా చేసి చూపిస్తూన్నామని గోరంట్ల మండల తెదేపా కన్వీనర్ గుత్త బాలకృష్ణ చౌదరి తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత



మిగతా 2లో

జౌళిశాఖమంత్రిసవితమ్మ ఆదేశాలతోగురువారంగోరంట్ల మండలంబూచేపల్లి,గుంతపల్లి, కరావులపల్లి వద్ద నూతన బీటి, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసారు కూటమి నేతలు, కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వ ర్యంలో గుత్తేదారు ధనుంజయ నాయుడు, కూటమి నేతలు కలిసి భూమి పూజ చేసారు, ఈ సందర్భంగా

# హైదరాబాద్ స్కూల్ తొమ్మిదేళ్ల విజయ భేరి

**నిన్నటి వరకూ పుస్తకాలతో కుస్తీలు పట్టిన బాలబాలికలు తమలో ఉన్న సరికొత్త కోణాన్ని ఆవిష్కరించడానికి అరుదెంచారు. వేషం... భాష మార్చారు... భళా అనిపించారు.**



**గార్లదిన్నె ఫిబ్రవరి 12 మనంన్యూస్:** సింగనమల మండలంలోని లోలూరు గ్రామం వద్ద ఉన్న హర్ష టయోటా ఎదురుగా ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ వార్షికోత్సవం సందర్భంగా పాంశాల ప్రాంగణమంతా విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లి తండ్రులతో అతిథులతో, కళాశాల సిబ్బందితో కళకళలాడుతూ వండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ శ్రీనివాసరావు, సింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ,ఎస్సై విజయ్ కుమార్, పాఠశాల సీఈవో ప్రతాపరెడ్డి , జిఎం రామ సుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ప్రయోజకులు అవుతారన్నారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తుంటారని, విద్యార్థులు మంచి అలవాట్లు నేర్చుకొని చదువుకుంటేనే సార్థకత ఉంటుందన్నారు. రోజూ తప్పకుండా కళాశాలకు హాజరు కావాలన్నారు. తోటి విద్యార్థులతో స్నేహ సంబంధాలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ...చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపితే మంచి అవకాశాలు వస్తాయన్నారు. విద్యార్థులు ప్రయోజకులుగా మారి తల్లితంద్రులకు, అధ్యాపకులకు, గ్రామానికి నుంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సీఈఓ



ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తమని నమ్మి తల్లిదండ్రులు తను పిల్లలను ఈ పాఠశాల చేర్పించినందుకు వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ప్రమాణం చేశారు. మా పాఠశాల గుర్తింపు పొంది అన్ని వసతులు, డిజిటల్ తరగతి గదులతో ఆహ్లాద కరమైన వాతావరణంలో విద్యను అందిస్తోందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన అధ్యాపక బృందం చేనడపబడుతున్న ఏకైక స్మార్ట్ అండ్ బెస్ట్ స్కూల్గా గుర్తింపు పొంది విద్యార్థులకు ఎప్పటి కప్పుడు సమాజిక స్పృహను గురించి తెలుపుతున్నామన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివితే,తమ ఉజ్జల భవిష్యత్తుకు పునాది అవుతుందని ఉద్బోధించారు. ప్రతి విద్యార్థి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది అందించే అన్ని అద్భుత అవకాశాలనూ చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతిఒక్కరూ



సమయాన్ని వృథా చేయకుండా, చదివే అలవాటును పెంపొందించుకుంటూ, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. తమవిద్యాబలాలు, బలహీనతలు, అవకాశాలూ ఇలాంటి వేడుకలు విద్యార్థులను మానసికంగా ఉత్సాహపరుస్తాయన్నారు. భయాలను అన్నింటినీ అధిగమించి, ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. విద్యార్థుల మానసిక స్థితి బాగున్నప్పుడే వారిసృజనాత్మకత, సామర్థ్యం వెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిఎం రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మొదటినుంచి మా పాఠశాలలో అకాడమిక్స్‌లో ముందున్నామన్నారు. రానన్న పదవ

- ✦ జోరుగా హుషారుగా...
- ✦ విద్యార్థులు కొత్త ఆలోచనలవైపు దృష్టి సారించాలి .. డీఎస్పీ శ్రీనివాసరావు
- ✦ ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి... సిఐ కౌలుట్లయ్య
- ✦ ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లిదండ్రులు, గురువులను మరవొద్దు... సీఐ శ్రీకాంత్
- ✦ విలువలతో కూడిన విద్యఅవసరం..ఎస్సైవిజయ్
- ✦ క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు.. జిఎం రామ సుబ్బారెడ్డి
- ✦ విద్యార్థులు చదువును చాలెంజ్‌గా తీసుకోవాలి సీఈఓ ప్రతాప్ రెడ్డి
- ✦ ప్రయత్నిస్తే విజయం మనదే.. ఏటీఎం శంకర్ నారాయణ
- ✦ ఘనంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యాన్యువల్ డే ప్రోగ్రాం
- ✦ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...సృజనోత్సాహం..

తరగతి పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి గొప్ప విజయాన్ని అందు కుంటామన్నారు. విద్యార్థులందరూ సోదరబా వంతో మెలగాలని సూచించాడు. చదువులో పోటీ పడాలని చెప్పారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించి నప్పుడు మారు మూల గ్రామాల్లోని పేదలకు తమ వంతు సహాయాన్ని అందించి సేవాగుణం అలవా టుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఉద్యోగాలు సంపాదించడం సులువు అని చెప్పారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరి తల్లితండ్రులు, అధ్యాపకులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఏజీఎం శంకర్‌నారాయణ



మాట్లాడుతూ డిసిప్లైన్‌కు మారుపేరు హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిదర్శనం అని ఆయన అన్నారు. , మంచి విద్యా డిసిప్లిన్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ వంటివి విద్యార్థులకు నేర్పించడమే మా బాధ్యత అని అన్నారు. విద్యను ప్రతి ఒక్కరూ చాలెంజింగ్గా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చదు వుతోపాటు, నైతిక,మానవత విలువలు అలవరచుకొని తమ లక్ష్యాన్ని ఎలా చేరుకొవాలో తెలిపారు. ప్రస్తుత సమాజంలో రాణించాలంటే చదువుతో పాటు, మాట్లాడే విధానం,



నడవడికలో మార్పు ఉండాలన్నారు. యాన్యువల్ డే లో అలరించిన విద్యార్థులు : హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యాన్యువల్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు, హిందీ సినిమా పాటలు, నృత్యాలు, కేరింతుల.. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు భోజన వసతి కల్పించారు.












## ఉప ముఖ్యమంత్రి పవన్‌తో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భేటీ

విడుదల చేయాలని పవన్‌తో కోరగా అందుకు స్పందించిన డిప్యూటీ సీఎం వెంటనే ఎకో పార్క్ కు సంబంధించిన నివేదికలు తెప్పించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే సోమందేపల్లి నుంచి తూముకుంట వరకు నాలుగువరుసలరహదారిఏర్పాటుకు సంబంధించి ఆర్ అండ్ బి రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో సమావేశమై వెంటనే పనులు ప్రారంభించేలాచూడాలన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్‌ప్రక్రియత్వరగాచేపట్టాలని కోరారు. అలాగే చిలమత్తూరు మండలం టేకు లోడు వద్ద పారిశ్రామిక వాడ అభివృద్ధికి పరిశ్రమలు త్వరగా వచ్చేలా చూడాలని ఆ శాఖ మంత్రి టీజీ భరత్ ను కోరారు. గొల్లపల్లి నుంచి మడకశిరకు వెళ్లేహంద్రీనివామడకశిరబ్రాంచ్ కెనాల్ కాలవను వెడల్పు చేయడానికి నిధులు త్వరగా ఇవ్వాలని మంత్రి రామనాయుడుకు నివేదించారు. అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణమునకు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ తో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భేటీ అయిన అనంతరం డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి జిల్లా అధికారులకు ఫోన్ చేసి హిందూపురం నియోజకవర్గ సంబంధించిన పంచాయతీరాజ్, అటవీ శాఖ సంబంధించినపనులపై ఆరా తీశారు. సూరప్పకుంటలో ఎకో పార్కు అభివృద్ధి సంబంధించిన నివేదికలు ప్రతిపాదనలు సిద్ధం చేసిపంపాలనిమునిసిపల్ కమిషనర్ మల్లికా ర్జునను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంత్రులను కలిసిన వారిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో పాటు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పి ఏ వీరయ్యలుఉన్నారనీఎమ్మెల్యే కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.



## అభివృద్ధికి మాట ఇచ్చాం...చేసి చూపిస్తున్నాం

కన్వీనర్‌బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మంత్రి సవితమ్మ పెనుకొండ నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తోందని,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మంత్రి సవితమ్మ ఈ పనులు చేయిస్తున్నారని, బూచేపల్లి వద్ద 2కోట్ల 50 లక్షలతో నూతన బీటి రోడ్డు, గుంతపల్లి లోని లక్ష్మీనరసింహ స్వామి గుడి వద్ద నుండి గ్రామంలోకి 10 లక్షల సీసీ రోడ్డు, కరావులపల్లి నుండి కరావులపల్లి తాండా వరకు 60 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణాలకు నేడు భూమి పూజ చేశామని,వచ్చే ఏప్రిల్ నాటికి గోరంట్ల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామానికి నూతన రోడ్లు వేసి, ఎక్కడ మట్టి రోడ్డు అనేదే లేకుండా చేస్తామని,గురువారం భూమి పూజలు చేసిన రోడ్లను నెల రోజుల్లో గుత్తేదారుధనుంజయనాయుడు రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తారన్నారు ఈ కార్యక్రమంలోకన్వీనర్ బాలకృష్ణ చౌదరి, ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కళల డైరెక్టర్ సోమశేఖర్, తెదేపా జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, మాజీ ఎంపీపీ విద్యాధరణి,గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజా నాగే నాయక్,సీనియర్‌నాయకులుపులేరు నరేష్, నిమ్మల శ్రీధర్, పాల సముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, ఏపీ ఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులుసుబ్బారెడ్డి, యువదళం అధ్య క్షులు పచఅశోక్,బిజెపిమండలఅధ్యక్షులులక్ష్మీనారాయణ,జనసేన మండలఅధ్యక్షులు లక్ష్మీనారాయణ,మాజీసర్పంచ్ ఉత్తమ్ రెడ్డి, సోమ శేఖర్, కూటమి నేతలు, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# అంగరంగా వైభవంగా మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు

✦ భారీ ఎత్తున కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు ✦ శుభాకాంక్షలు తెలియజేసిన అభిమాన జనం



**మడకశిర, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్, పట్టువదలనివిక్రమార్కుడుడాక్టర్ఎన్. రఘు వీరారెడ్డి జన్మదినోత్సవ వేడుకలను అంగ రంగా వైభవంగా నిర్వహించారు.మొదట రాజీవ్ గాంధీ విగ్రహానకు పూలమాలవేసి ఘన నివాళు అర్పిం చారు. మడకశిర పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కరి కెర సుధాకర్ సార థ్యంలో పార్టీ శ్రేణులు,అభిమానులు,భారీజనమధ్య గురువారం భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు, ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు, అన్నదానం నిర్వహిం చారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి లో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసారు.మడకశిర పట్టణ సమీపంలోని, పెనుకొండ రోడ్డులో గల తులసి దామ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న దానం చేసి పండ్లు పంచి పెట్టారు. అదేవిధంగా నీలకంఠా పురం దేవస్థానములో అభిమానులు, గ్రామస్తులు కలసి ప్రత్యేక పూజలు జరిపించి స్వీట్స్ పంచి పెట్టారు.ఒక్క మాటల్లో చెప్పాలంటే గాంధే వాది, అందరి వాడు డాక్టర్ రఘువీరారెడ్డి వారి 69వ జన్మదిన వేడుకలను గురువారం పండుగ వాతా వరణంలో జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జి.



ప్రభాకర్‌రెడ్డి,మండలకన్వీనర్లుటీవీఎస్ మంజునాథ్, నాగరాజు, లోకేష్ పట్టణ అధ్యక్షులు బాబు ప్రసాద్,సోషల్‌మీడియాకన్వీనర్లుకోడిపల్లి మోహన్, తాళికెర రంగస్వామి, వరుణ్ శెట్టి, నాయకులు బయపరెడ్డి, సాయి సనత్, శివ, కుళ్లాయప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ ప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు భారీ ఎత్తున జనం పాల్గొన్నారు.





# నీలకంఠాపురం దేవస్థానములు శ్రీ తుమ్మల మారమ్మ దేవస్థానం దర్శనం

– డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య డిడిఓ రామకృష్ణలు



**మడకశిర, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** మడకశిర మండలం నీలకంఠా పురం దేవస్థానములు, గుడిబండ గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మలను గురు వారం జిల్లాపరిషత్ డెప్యూటీ సిఇఓ వెంకట సుబ్బయ్య, డిడిఓ రామకృష్ణ తదితరులు దర్శించుకున్నారు.నీలకంఠాపురం దేవస్థానములలో వారు ప్రత్యేక పూజలు జరిపించారు, అదేవిధంగా గుడిబండ శ్రీ తుమ్మల మారమ్మకు ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన పూజారప్ప తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమ్మ వారికికుంకుమార్చనలు జరిపి మహామంగళహారతి తీర్థ ప్రసాదం స్వీకరిం చారు.వారితో పాటు నియోజక వర్గంలోని 5 మండలాలకు చెందిన ఎంపీడీఓ లకు దేవాలయం పూజారప్ప శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి దీవించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు కేశవరెడ్డి, రామారావు, నాగేశ్వరశాస్త్రి,గంగాధర్, అగళి డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి ప్రకాష్ పాల్గొన్నారు.



# ఆకర్షణ మాయలో యువత... అంధకారంలో భవిత

క్షణికాకర్షణకు చిత్తవుతున్న జీవితాలు బాధ్యతను విస్మరిస్తున్న యవ్వనం



**గార్లదిన్నె ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** నేటి యువతరం ఒక ప్రమాదకరమైన భ్రమలో జీవిస్తోంది. ఆకర్షణను ప్రేమగా పరిగణిస్తూ, భావోద్వేగాలను భవిష్యత్తు కన్నా గొప్పగా భావిస్తూ జీవితాలను పణంగా పెడుతోంది. ముఖ్యంగా ఫిబ్రవరి 14 రాగానే ప్రపంచమంతా ఎర్రటి రంగులో మునిగిపోతుంది. కానీ ఆ రంగుల వెనుక దాగి ఉన్న చేదు నిజాలు చాలా గాఢమైనవి. ప్రేమ అనే పవిత్ర భావనను ప్రదర్శనగా మార్చేసిన ఈ కాలంలో, బాధ్యతను విస్మరిస్తే జీవితం విషాదాంతమవుతుందనే హెచ్చరికలు మన కళ్ళ ముందే కనిపిస్తున్నాయి.మార్కెట్ మాయాజాలం భావోద్వేగాల వ్యాపారం'వాలెంటైన్స్ డే' పేరుతో నేడు ప్రేమ ఒక మార్కెట్ వస్తువుగా మారి పోయింది. గులాబీలు, ఖరీదైన బహుమతులు, రెస్టారెంట్ ఆఫర్లు, సోషల్ మీడియా హంగామా ఇవన్నీ యువ మనసులను ఒక కృత్రిమ భావోద్వేగ ఉత్సవంలోకి నెట్టేస్తున్నాయి. ఇక్కడ వేధిస్తున్న ప్రశ్న ఏమిటంటే ఇది నిజమైన హృదయాల కలయికా? లేక వ్యాపార శక్తులు సృష్టించిన మాయాజాలమా? త్యాగం, నిబద్ధత, పరస్పర గౌరవం పునాదిగా ఉండాల్సిన ప్రేమ, నేడు కేవలం ఒక రోజు హం గామాగా మిగిలిపోవడం ఆందోళన కరం. ఆకర్షణను ప్రేమగా భ్రమించొద్దు : బాహ్య సౌందర్యం, శైలి, మాటతీరు చూసి కలిగే క్షణిక ఆకర్షణను ప్రేమగా పొరబడటం ఒక పెద్ద అపోహ. ఇవి అద్దంపై రాసిన అక్షరాల్లాంటివి చిన్న నీటి చుక్క పడినా చెరిగిపోతాయి. నిజమైన ప్రేమ అంటే ఒకరినొకరు చూసుకోవడం మాత్రమే కాదు, కలిసి ఒకే లక్ష్యం వైపు ప్రయాణించడం. ఆర్థికంగా, మానసికంగా పరిపక్వత సాధించ కుండా, కేవలం భావోద్వేగాలపై నిర్మించుకునే బంధాలు పేకమేడల వంటివి. ఆవేశం తగ్గి వాస్త వాలుఎదురైనప్పుడుఅవి కుప్పకూలి పోతాయి.. డిజిటల్ ప్రేమ తెర వెనుక ఒంటరితనం నేటి డిజిటల్ యుగంలో ప్రేమకు ప్రమాణం 'లైక్స్' మరియు 'స్టేటస్'లు అయ్యాయి. 'పోస్ట్ పెట్టావా' అన్నదే ప్రశ్నగా మారుతోంది తప్ప, 'పక్కన నిలబడ్డావా?' అన్న ఆలోచన రావడం లేదు. నిజమైన ప్రేమ ఫోన్ స్క్రీన్‌లో ఉండదు; జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు చేతులు పట్టుకుని నిలబడే ధైర్యంలో ఉంటుంది. ఆన్‌లైన్ ఆత్మీయత ఆఫ్‌లైన్ బాధ్యతగా మారకపోతే అది కేవలం కాలక్షేపమే అవుతుంది.దారి తప్పుతున్న భావోద్వేగాలు చదువు, కెరీర్ అనే రెండు కళ్లు మూసుకుని ప్రేమలో మునిగిపోతే జీవితం అగాధంలోకి వెళ్తుంది. కొద్ది రోజుల పరిచయాన్ని సర్వస్వంగా భావించడం మానసిక అపరిపక్వతకు నిదర్శనం. ఎదుటివారి 'కాదు' అనే నిర్ణయాన్ని గౌరవించలేని స్థితి ప్రేమ కాదు, అది స్వార్థం. కుటుంబ విలువలను విస్మరించి, ఆర్థిక స్థిరత్వం లేకుండా తీసుకునే ఆవేశపూరిత నిర్ణయాలు చివరకు కన్నీటి గాథలుగా మిగిలిపోతున్నాయి.ఒక విషాద గాథ సమాజానికి హెచ్చరిక ఇటీవల తిరుపతి జిల్లాలో చోటుచేసుకున్న హృదయవిదారక ఘటన మనందరికీ కనువిప్పు. పెద్దలను ఎదిరించి ప్రేమే సర్వస్వమని పెళ్లి చేసుకున్న ఒక యువతి, ఆర్థిక అస్థిరత మరియు అప్పుల ఊబిలో కూరుకుపోయి, తన ఇద్దరు బిడ్డల ప్రాణాలు తీసి తాను బలవన్మరణానికి పాల్పడింది. ఆమె రాసిన ఆఖరి లేఖలో ఉన్న ఒక వాక్యం "ప్రేమ అనేది కేవలం భావనకాదు... జీవితాంతం మోయాల్సిన బాధ్యత" నేటి యువతకు ఒక పెద్ద గుణపాఠం.బాధ్యతతో కూడిన బంధమే నిజమైన ప్రేమ నిజమైన ప్రేమలో పరస్పర గౌరవం, కుటుంబ విలువలు, మరియు ఆర్థిక అవగాహన అంతర్భాగంగా ఉండాలి. ప్రేమ మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చాలి తప్ప, అగాధాల్లోకి నెట్టకూడదు. వాలెంటైన్స్ డే అనేది ఒక రోజు వేడుక కాదు, అది రెండు మనసుల మధ్య జీవితాంతం నిలిచే బాధ్యతకు ఆరంభం కావాలి.క్షణికమైన మోహానికి తలవొంచి జీవితాన్ని పణంగా పెట్టకండి. క్షణిక ఆకర్షణ సృష్టించే మాయాజాలంలో చిక్కుకోవద్దు. మీ వ్యక్తిత్వాన్ని గౌరవించి, మీ భవిష్యత్తును వెలిగించే పరిపక్వమైన బంధాన్నే ఎంచుకోండి. గుర్తుంచుకోండి... ప్రేమ మీ ఉన్నతికి సోపానం కావాలి తప్ప, పతనానికి పునాది కాకూడదు."

**జి. అజయ్ కుమార్**



# దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ డిపోలో ఎర్ర బ్యాడ్జిలతో నిరసన

– ఎన్ఎంయుఏ అధ్యక్షులు ముద్దప్ప



**మడకశిర, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** కార్మిక, కర్షక దేశ వ్యాప్త సమ్మెకు ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జిలు ధరించి డ్యూటీకి హాజరై నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఎన్ఎంయుఏ మడకశిర డిపో కమిటీ అధ్యక్షులు ముద్దప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, డ్రైవర్, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు హేమావతి చింత ఫలాశయం వారపు సంత బహిరంగ వేల పాట

– పంచాయతీ కార్యదర్శి ఈరన్న



**అమరాపురం, ఫిబ్రవరి 12,మనం న్యూస్:** నేడు శుక్రవారం అమరాపురం మండలం, హేమావతి పంచాయతీ పరిధిలోని చింత ఫలాశయం, వారపు సంత, శ్రీ సిద్దేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు పన్నేతర ఆదాయం కోసం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఈరన్న తెలిపారు. గురు వారం తన కార్యాలయంలో అయన మాట్లాడుతూ నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు హేమావతి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో పన్నేతర ఆదాయ ములకు సంబంధించి వేలంపాట చింతఫల సాయం , వారపు సంత, శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పన్నేతర ఆదాయముల వేలం పాట నిర్వహిస్తున్నందున ఆసక్తిదారులు రూ 5వేలు డిపాజిట్ సమర్పించి పాల్గొనవలసినదిగా అయన కోరారు.ఎంపీడీఓ రామారావు, డెప్యూటీ ఎంపీడీఓ మూర్తి వారి ఆదేశాల మేరకు, స్థానిక సర్పంచ్,సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిం చనున్నట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి ఈరన్న తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ మూర్తి

**గుడిబండ ఫిబ్రవరి 12 మనంన్యూస్ :** గుడిబండ మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి అలియాస్ షావుకారి కుమారుని వివాహం కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలోని మంజునాథ కళ్యాణమండపం లో వివాహం జరిగినది. ఈ కార్యక్రమునకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి హాజరై వధూవరు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, డీలర్ లోకేష్ ,నరసప్ప ,నాచేపల్లి కరి బూతే గౌడ్ ,డాక్టర్ కృష్ణమూర్తి, ఎస్ తిప్పేస్వామి ,జవనడుకు రంగ తదితరులు పాల్గొన్నారు.



## డీఈవోకు నివేదిక...సిఆర్ఎంటిను నియామకం

మనం కథనానికి స్పందన...

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 12 మనంన్యూస్:** ధర్మవరం మండల పరిధి లోని సీసీ కొత్తకోట ప్రాథమిక పాఠశాలలో వీధులకు దోమ కుట్టిన ఉపాధ్యాయుడు, మూడు బావులు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్లడంతో పలుకులు వేసిన సంఘటనను మనం దినపత్రికలో "ఏకో ఉపాధ్యాయుడు...ఎగనాం పెట్టాడు" అనే శీర్షిక కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ఆదేశాల మేరకు ఎంఈఓ రాజేశ్వరి దేవి స్పందించారు. సీసీ కొత్తకోట పాఠశాల ఉపాధ్యాయుడు విధులు హాజరై ధర్మవరం వెళ్లిన వాటిపై ఎంఈఓ విచారణ చేసి డిఇఓ కు నివేదిక పంపామని ఆమె తెలిపారు. అదేవిధంగా మూడు బావుల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు సెలవు పై వెళ్లడంతో ప్రత్యేకంగా సి ఆర్ ఎం పి లను నియామకం చేసి విద్యా బోధన అందిస్తున్నామని ఎంఈఓ తెలిపారు.

## 21న మడకశిర కుంచిటిగర సంఘం సర్వసభ్యుల సమావేశం

– అధ్యక్షులు అనంతరాజు



**మడకశిర, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** ఇదే నేల 21న శనివారం మడకశిర నియోజక వర్గం కుంచిటిగర సంఘం సర్వసభ్యుల సమావేశం నిర్వహించ నున్నట్లు సంఘం అధ్యక్షులు బి. అనంతరాజు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ సంఘం సభ్యత్వ నమోదు, మడకశిర పట్టణం సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న కుంచిటి గర సముదాయ భవనం (కల్యాణ మండపం)నిర్మాణం పనులు పూర్తి చేయడం తదితర అంశాలపైఈసమావేశంలోచర్చించడం జరిగితుం దన్నారు. కావున సంఘం కార్యవర్గ ఆభ్యులు, డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, కుల బంధువులు తప్పక హాజరు కావాల్సిందిగా అధ్యక్షులు అనంతరాజు కోరారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ కి ఘన సన్మానం



**పెనుకొండ ఫిబ్రవరి 12 మనంన్యూస్ :** ఇటీవల హిందూపురం జిల్లా కోర్టు కు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులు అయిన సీనియర్ న్యాయవాది గోపాలకృష్ణ పెనుకొండ కోర్టుకు తమ విధి నిర్వహణలో భాగంగా సందర్శించిన సందర్భంగా పెనుకొండ బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాల్మీకి శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ లక్ష్మి నారాయణ, వైస్ ప్రెసిడెంట్ కురుబ అశ్వర్థ, మాజీ అధ్యక్షులు నాగరాజు, ఇతర న్యాయవాదులు జావేద్, నాగిరెడ్డి, రవి, గుండాచారి, సుబ్బు, నాగేంద్ర తదితరాలు పాల్గొన్నారు

## డీసీఎంఎస్ వాణిజ్య సముదాయాన్ని తనిఖీ చేసిన చైర్మన్

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 12 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని సబ్జైలు ఎదురుగాఉన్నడీసీఎంఎస్వాణిజ్యసముదాయాన్ని జిల్లా డీసీఎంహెచ్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ గురువారం తనిఖీ చేశారు. అద్దెకి ఇచ్చిన దుకాణాల యజమానులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది ఇంద్రసేనారెడ్డి తో కందులు కొనుగోలు ప్రక్రియ ఎలా కొనసాగుతుంది అని ప్రశ్నించారు. సక్రమంగా జరుగుతుందని ఆయన సమాధానం చెప్పారు. ఎలాంటి అవకతవకలు లేకుండా సక్రమంగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, పాల్గొన్నారు.



# విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి భాస్కర్




**సింగనమల ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** సింగనమల మండలం.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్.రైతు సంఘం సిఐటియు. కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి కష్టజీవుల పొ ట్టలు కొట్టే వి.బి.జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి. పని హక్కును కాపాడుకుందాం కొత్త చట్టం రాష్ట్రానికి భారం కార్పొరేట్లకు లాభం జయప్రదం చేయాలని. లేబర్ కోడ్స్ ను తిప్పి కొడదాం దేశ వ్యాప్తసమ్మెను 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేస్తూ సింగనమల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండ్ సర్కిల్అంబేద్కర్ విగ్రహం దగ్గర మానవహారం ర్యాలీ నిర్వహిస్తూ ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్. అంగనవాడి ప్రాజెక్టు లీడర్ రమణమ్మ మాట్లాడుతూ నాలుగు కార్మిక కోడ్లను మరియు వాటి నియమాలను రద్దు చేయాలి. అంగన్వాడీలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అంగన్వాడి ఆశ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి మరియు పెన్షన్ చెల్లించాలి ప్రభుత్వ కార్యాలయ సంస్థలను ప్రైవేటుకి పరం చేయరాదు.మినీ సెంటర్ మెయిన్ సెంటర్లుగా గుర్తించాలి ఉపాధి హామీ కూలీల దగ్గర సమస్యలు తెలుసు కుని ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారం కోసం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆఖరి చావులో నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. వామపక్ష పార్టీల కృషితోనే ఈ పథకం వచ్చింది ఆ స్థానంలో తెచ్చిన కొత్త చట్టం విబిజి రాంజీ ఉపాధి హామీ హక్కును దెబ్బతీసింది కేంద్రం తన బాధ్య తను 90% నుండి 60% వరకు తగ్గించుకొని రాష్ట్రాలపై భారం మోపడం వల్ల భూస్వాములు పెత్తనం పెరిగి తిరిగి వలసలు ఆత్మహత్యలు గ్రామీణ నిరుద్యోగం పెంచుతుంది కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు అత్యధిక మంది కూలీలు పేద రైతులు ప్రయోజనం కలిగి చట్టంలో సమాన పనికి సమాన వేతనం అమలవుతున్న ఏకైక చట్టం స్వతంత్రం వచ్చిన 58 సంవత్సరాల తర్వాత పని హక్కు కల్పించిన ఈ చట్టం మన జిల్లా నార్పల మండలం బండ్లపల్లిలో ఫిబ్రవరి 26 సంవత్సరంలో ప్రారంభించిన ఈ చట్టం ఈ 20 సంవత్సరాల కాలంలో పేదల భూములు అభివృద్ధికి గ్రామాల మౌలిక సదుపాయాలకు ఎంతో ఉపయోగపడిన ఈ చట్టం వల్ల మన జిల్లాలో ఈ పథకం 19.06 దళితులు3.65 గిరిజనులు అనగా22 శాతం మంది అట్టడుగు వర్గాల పేదలు మిగిలిన వారు ఇరకబడిన కులాల వారు మైనార్టీలు అగ్రకులాలు చెందిన పేదలకు తెచ్చిన కొత్త చట్టం ఉపాధి హక్కును రామ్ రామ్ చెప్పింది గ్రామీణ పేదలకు ప్రజలకు మన జిల్లా అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగించి ఈ నూతన చట్టాన్ని రద్దుకే అవగాహన రాష్ట్ర సదస్సు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనంతపురం జరిగే సదస్సుకు వ్యవసాయ కూలీల కార్మికులు నిరుద్యోగులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ సమ్మెను విజయవంతం చేయాలని. ఇప్పటివరకు వేతనాలు పెంచుకునే వ్యవస్థ త్రయపక్షిక విధానం లేబర్ కోర్టులో రుద్దయిందా లేదా లేబర్ కోర్సులో ఒకే దేశం ఒకే వేతనం పేరుతో జాతీయ కనీస వేతనం రోజుకు 175 ప్రకారం వేతనాలు పెరగబోవు తగ్గుతాయి దేశంలో వేతనం కనీసంగా ఉన్న రాష్ట్రాన్ని కొల బద్దంగా తీసుకున్నారు పని గంటలు 8 నుంచి 12 కు మార్చారు ఓవర్ టైంకు అదనపు జీతం చెల్లించకుండా చేశారు. తెలియజేస్తూ రైతులకు స్మార్ట్ మీటర్ ఫ్రీ ఫైర్ మీటర్లు వెంటనే రద్దు చేయాలి రైతులకు పాత పద్ధతిలోని కరెంటు రైతులకుఉచితంగాఇవ్వాలి..అంగన్వాడి. సమస్యలు రైతాంగ సమస్యలు. ఉపాధి హామీ కూలీల సమస్యల కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ. ఈ సమ్మె ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అందరం జయప్రదం చేయడం జరిగింది.ఆశా మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో హమాలీ యూనియన్ సమస్యలు పరిష్కరించాలనికోరుతూ పాల్గొన్నవారు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కొండారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామాంజనేయులు సుంకన్న ఎస్ఎఫ్ఐజిల్లాసహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్ సెక్టర్ లీడర్లు భారతీ ప్రమీల రత్నమ్మ నాగేశ్వరి భాగ్య కాంతమ్మ నాగమ్మ అంగన్వాడి కార్యకర్తలు 120 మంది దాకా . మేకల పెద్దన్న తులసి ప్రజానాట్యమండ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు లక్ష్మీపతి ఎర్రి స్వామి చంద్రశేఖర్ మట్టి చెంగల్ లో ఆదిన్న శ్రీనివాసులు హరిదాసు నాగరాజు కుల్లాయి స్వామి కొల్లాయప్ప ఆంజనేయులుధనమునెప్ప ఆంజనేయులు వెంకటనారాయణ. సుంకన్న రామకృష్ణ కొల్లాయప్ప నాగయ్య రామాంజనేయులు పెద్ద కృష్ణ సాంబశివుడు లక్ష్మన్న వెంకటనారాయణ లక్ష్మీదేవి నాగభూషణం ఆదినారాయణ లాల్మనేని లాలప్ప చామంతి అశ్విని నాగరాజు హనుమంతు చంద్రప్ప రామాంజనేయులు రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దామోదరం సంజీవయ్య విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి




**పెనుకొండ ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. పెనుకొండలోని జిల్లా మాల మహానాడు కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ...ఈ నెల 14న మడకశిర పట్టణంలో దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు మరియు అనంతరం కూడా ఉమ్మడితెలుగురాష్ట్రాల్లో దళితుల జీవన పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయన్నారు. అలాంటి కాలంలో కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలోని ఒక నిరుపేద మాల కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, తన మేనమామ సహకారంతో విద్యాభ్యాసం పూర్తి చేసి రాజకీయ రంగప్రవేశం చేసిన మహనీయుడని గుర్తుచేశారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత దళితుల హక్కుల సాధన కోసం కృషి చేసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు తొలి దళిత ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు.భూ పంపిణీ, గృహ నిర్మాణ పథకాలు, వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛన్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన అధికారులపై చర్యలు తీసుకునేందుకు అవినీతి నిరోధక శాఖను ఏర్పాటు చేసిన తొలి ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారని గుర్తుచేశారు.అటువంటి మహనీయుడి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మాల సోదరసోదరీమణులు,ఉద్యోగులు,ఉపాధ్యా యులు, విశ్రాంతి ఉద్యోగులు, విద్యార్థులు, రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కార్మికులు, రైతులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మాలల ఐక్యతను చాటుకో వాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా రథసారథులు ఎం.ఎన్. మూర్తి (ఎక్స్ డివిఎంసి సభ్యులు,పెనుకొండ), డా. గుమ్మగట్టు ఈశ్వరయ్య, కురుగుంట గోవిందు, గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలపై సిపిఐ, ఏఐటీయూసీ,రైతు సంఘాల గర్జన



**అనంతపురం ఫిబ్రవరి 12 మనంన్యూస్‌ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు, ఎన్జీవో సంఘాలు కదం తొక్కాయి. అరుణ పతాకం చేత పట్టుకుని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఏఐటియుసి, సిఐటియు,ఏఐఎఫ్టియు, వైఎస్ఆర్ టి.యు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు,ఆర్ టి సి, ఎల్ఐసి ఉద్యోగులు తదితర సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన సభ నిర్వహించారు.కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు ముత్తూజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ లు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నేత జగదీష్ మాట్లాడుతూ కార్మికులు దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించిన నాలుగు లేబర్ చట్టాలను అమలు చేస్తున్న పేరుతో కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ప్రజల హక్కులను హరించే విధానాలను కొనసాగిస్తే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటాలు కొనసాగుతాయన్నారు. శ్రామికులు, రైతు కూలీలు రెండు పూటలా కడుపునిండా భోజనం చేయగల పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతయని పేర్కొన్నారు. దేశంలో పండే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా విదేశాల నుంచి దిగుమతులు చేస్తూ రైతుల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలు కొనసాగుతున్నాయన్నారు.రాష్ట్రం 40 శాతం, కేంద్రం 60 శాతం భారాన్ని భరించాలనే విధానాలు రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతున్నాయని ఆరోపించారు.ఎన్డీఏ కూటమి విధానాలు రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టినా కూడా కొన్ని ప్రభుత్వాలు కేంద్రానికి వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్రం పార్లమెంటులో కీలక అంశాలపై చర్చకు ముందుకు రాకుండా తప్పించు కుంటోందన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలు, ఇతర విధానాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కు కర్మాగారం, బ్యాంకులను ప్రైవేటు పరం చేసే ప్రయత్నాలు ప్రజా సంపదను కార్పొరేట్లకు అప్పగించడమేనని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని కాగ్ నివేదికలు వెల్లడించాయన్నారు. రైతులను ఇబ్బందుల్లోకి నెట్టే విధంగా నల్లచట్టాలను అమలు చేస్తున్నారన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంస్థలు కలసి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నాయన్నారు.కనుక కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జగదీష్ స్పష్టం చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ 11 సంవత్సరాల పాటు అధికారంలో నున్న ఎన్డీయే ప్రభుత్వం కోట్లాది రైతు,కార్మికులకు చెందిన చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. బిజెపి అనుకూల బడా పారిశ్రామిక వర్గాలకు అనుగుణంగా 4 లేబర్ కోర్టు చట్టాలను తెచ్చి కార్మికులను బానిసలుగా చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జాఫర్ పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి

### కార్మిక చట్టాల రద్దు కై అనంతలో కదం తొక్కిన కార్మికలోకం

పాళ్యం నారాయణ స్వామి మాట్లాడుతూశ్రామికులు, రైతు కూలీలు రెండు పూటలా కడుపునిండా భోజనం చేసే బాగ్యం కలగకుండా కేంద్రం కుట్ర పన్నిందన్నారు.ఈ విధానాన్ని దేశ ప్రజలు సమైక్యంగా ఎదుర్కోవాలన్నారు. సిపిఐ సహాయ జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ భారతదేశంలో పండే ధాన్యం కొనుగోలు చేయకుండా విదేశాలనుండి ధాన్యం దిగుమతి చేసుకుంటున్నారన్నారు.. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం 11 సవంత్సరాలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో రైతులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడితే తమ పార్టీ సహించదన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఏక పక్షంగా అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని రాజకీయ పార్టీలు, ఎన్జీఓ, కార్మిక సంఘాలు ముక్త కంఠంతో వ్యతిరేకించాలన్నారు. దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ లెక్క చేయకపోవడం దేశ ప్రజలు చేసుకొన్న దురదృష్టకరమన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి.సి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మిక, కర్షక వివిధ రంగాలకు చెందిన అసంఘటిత కార్మికులు దేశ వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టే వ్యతిరేక విధానాలను నిరసిస్తుంటే రాష్ట్రంలో నున్న కూటమి పెద్దలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.ఈ ఉద్యమాన్ని చూచి కళ్లు తెరవాలని రమేష్ కోరారు. నగరపాలక సంస్థ మేయర్ వసీమ్, డిప్యూటీ మేయర్ వాసంతి,వైఎస్ఆర్టియు నాయకులు కొర్రపాడు హుస్సేన్, వైసీపీ యువజన నాయకులు పెన్నా ఓబులేసు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.వి.నాయుడు, ఏఐఎఫ్టియు నాయకులు చంద్రశేఖర్,నాగరాజులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, ఎ.పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య బి. రమణయ్య, జి. సంతోష్ కుమార్,రాజేష్, కుల్లాయిస్వామి, చెన్నప్పయాదవ్, చిరంజీవి, పెదిదయ్య, వై.ఎల్. రామాంజ నేయులు,నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు, గొర్రెల పెంపక దారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోతలయ్య, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, బికెఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి సి. రాజు, మున్సిపల్ వర్కర్స్ యునియన్ నాయకులు శివక్రిష్ణ, సిపిఐ నగనాయకులు కె.అలిపీరా, ఎలుట్ల నారాయణ స్వామి చందు,భాషా, గాదిలింగ, జయలక్ష్మి, జానకి టి వి టవర్ శ్రీనివాస్, ఏఐవైఎఫ్ శ్రీనివాస్, శ్ఆనంద్, రహంతుల్లా, యశోదమ్మ, సుందరాజ్, ఆచారి,బికెఎస్ మండల సహాయ కార్యదర్శులు రామంజి, ఆనంద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నగర అధ్యక్షులు మంజునాథ్‌నాయకులుసమీర్‌సాయి కార్తీక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### – ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల ప్రత్యేక కృషి పట్ల హర్షం – రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల ప్రత్యేక కృషి హర్షించదగ్గ విషయమని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలచొరవతో తాగునీటి సమస్య పరిస్కారం కోసం ఒకేసారి 29 కొత్త బోర్లకు మోటార్, పంపులు, కేబల్ వైర్, స్టార్టర్ లు మంజూరుతో గురువారం వాటిని పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంనకు చేరుకున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలారోజులుగా తాగు నీటి సమస్య నెలకుని ఉండడంతో దానిని నివారించడానికి మడకశిరఎమ్మెల్యేగారాజు ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో 200 వందల బోర్లను కొత్తగా త్రవ్వించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి క్లస్టర్ కన్వీనర్,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, మండల కన్వీనర్ నాగరాజు, నాయకులు మారుతీ రెడ్డి, శ్రీనాథ్ నాగేంద్ర, పాల్గొన్నారు.



# రెవెన్యూ రికార్డులు పారదర్శకంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయం

ఆర్.ఓ.ఆర్ నమోదు, అన్‌క్లెయిమ్డ్ మరియు ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఔట్‌పేషెంట్ విభాగం, ల్యాబ్, మందుల నిల్వ గది, ప్రసూతి విభాగం తదితరాలను తనిఖీ చేసి రోగులకు సమయానికి చికిత్స అందించాలనీ, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించి ప్రతి అర్హుడికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ మక్బుల్ భాష, వైద్యాధికారిణి అలేఖ్య, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



# నాకు సీటు ముఖ్యంకాదు.. ఎన్నికలలో వచ్చే భారీ మెజార్టీని ముఖ్యం

సముచిత గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులోఉంటానని,వారి సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని రంగయ్య పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు ,సర్పంచులు,స్థానిక వైసిపినాయకులుకార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలమత్తూరులో కార్మికుల సమ్మె విజయవంతం

**చిలమత్తూరు, ఫిబ్రవరి 12,మనంన్యూస్:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు గురువారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చిలమత్తూరు మండలంలో విజయవంతమైంది. సిఐటియు అనుబంధ కార్మిక ప్రజాసంఘాలైన అంగన్వాడీ, ఆశ, పారిశుధ్య, పంచాయితీ కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మరోవైపు సమ్మెకు సంఘీభావంగా బ్యాంకులు మూసివేసి నిరసన తెలిపాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయ అధికారులు, సిబ్బంది సైతం సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రోజుకు 12 గంటల పని నియమం పెట్టడం దారునమన్నారు. ఒకవైపు పేద, మధ్యతరగతి ప్రజలపై అధిక భారాలు వేస్తూ, మరోవైపు కార్పొరేట్లకు రాయితీలిస్తూ ప్రభుత్వ సంస్థలు ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ప్రవీణ్ కుమార్, బీ. వెంకటేష్, లక్ష్మి నారాయణ, రామ చంద్ర,మహిళాకార్మిక నేతలు శోభమ్మ, రామతులసమ్మ, వణిజమ్మ, భాగ్యమ్మ, ఆశా వర్కర్లు శోభమ్మ, లక్ష్మి, రెడ్డమ్మ తదితరలు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో పుట్టపర్తి నియోజకవర్గ సమస్యలపై చర్చ...

## -విద్యారంగ సమస్యలు తీర్చాలన్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి - మంత్రి నారా లోకేష్ భరోసా



**పుట్టపర్తి ఫిబ్రవరి 12 మనం న్యూస్:** అసెంబ్లీ సమావేశాల్లోపుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి అంశాలు ప్రధానంగా గురువారం చర్చకు వచ్చాయి. స్థానిక ప్రజల అవసరాలు, ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధిపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రభుత్వం దృష్టిని ఆకర్షిస్తూ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రాంతీయంగా విద్యా అవకాశాలను విస్తరించడం, ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం, అసంపూర్తిగా ఉన్న విద్యాసంస్థల నిర్మాణాలను పూర్తి చేయడం వంటి అంశాలను సభలో ప్రస్తావించారు. పుట్టపర్తి ప్రాంతంలో ఐటీ ఆధారిత విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలంటే ప్రాంతీయ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థలు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఐటీ రంగంలో నైపుణ్యాల పెంపు ద్వారా యువతకు ఉద్యోగ అవకా శాలు పెరుగుతాయని వివరించారు. రాయలసీమ ప్రాంతానికి ఐటీ విద్యా వసతులు విస్తరించడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

**సమస్యలు సీఎం దృష్టికి.**

ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సభలో ప్రస్తావించిన అన్ని డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా యువతకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ రోడ్డు సేఫ్టీ, ప్రజల భద్రత కోసం జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద పోలీసులు గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన ధ్యేయం. నేరాలను అరికట్టడం, చట్ట ఉల్లంఘనలను నిరోధించడం కోసం జిల్లాలో వాహనాల తనిఖీలు ప్రతీరోజు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో లైసెన్స్, రిజిస్ట్రేషన్, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని, వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని, అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ తనకీలు హిందూపురం రూరల్ సీఐ కె.జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని చున్నంగా పరిశీలించారు.






# ఫుడ్ బాస్కెట్ అమలు సామర్థ్యం పెంపు అవగాహనతోనే సాధ్యం

**-ఫుడ్ బాస్కెట్ కార్యాచరణపై శిక్షణ -సభ్యులు అవగాహనతోనే అభివృద్ధి సాధ్యం**

**కుందుర్పి, ఫిబ్రవరి 12, మనం న్యూస్ :** ఫుడ్ బాస్కెట్ కార్యాచరణపై అమలుపైన సభ్యులు ప్రతిఒక్కరూ అవగహన కలిగినపుడే అభివృద్ధి సాధ్యమని,ఆ దిశగా ముందుకు పయనించాలని ప్రాజెక్టు అసోసియేట్, జయ లక్ష్మి, ఎపియం, సర్దానప్పలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పి మండల సమైక్య కార్యాలయంలో ఆర్,వై,యస్,యస్,రైతు సాధికార సంస్థ,యస్,ఇ,ఆర్,పి , గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శాఖల మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ బాస్కెట్ కార్యాచరణ, అమలు సామర్థ్యం పెంపు పైన శిక్షణ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు, వాటి ఉత్పత్తుల ద్వారా ఎలా లాభాలు పొందాలి అన్న విశ్లేషణ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లేఖ ప్రాజెక్ట్ అసోసియేట్, జయలక్ష్మి హెచ్,యన్, యన్,ఎప్,ఎప్, సర్దానప్ప ,ఎ.పి.ఎం, సి.సి లు.శివన్న , శ్రీనివాసులు, షఫీఉల్లా, కామూర్తి , మల్లిఖార్జున మార్కెటింగ్,యం,టి రైతు సాధి కర సంస్థ సిబ్బంది రమేష్ మండల ఇంచార్జి, విఓఏ లు, యానిమేటర్లు, విఓ సభ్యులు, సబ్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. హాజరు .

# ఒకవ్యక్తి పై మరో వ్యక్తి హత్యాయత్నం

**-భూతగాధ విషయంలో దాడి చేసిన ముద్దాయి అరెస్ట్**

**-ముద్దాయిని కళ్యాణదుర్గం రిమాండ్‌కు తరలింపు - వడ్డేపాలెంలో ఘటన**




**కుందుర్పి, ఫిబ్రవరి,12, మనంన్యూస్:** వడ్డేపాళ్యం గ్రామంలో ఓవ్యక్తి పైన మరో వ్యక్తి హత్యా యత్నం చేసిన కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు గురువారం కుందుర్పి మండల యస్, ఐ,జి, మహేష్ తెలిపారు. భూతగదా విషయంలో ముద్దాయి దాడిచేసిన చిన్న ఈరప్ప వారి నాన్న ఓబయ్య కుమారుడు ఈరన్న, భూతగాధా విష యంలో మనసులో పెట్టుకుని ఇతని చిన్న నాన్న పాలక్క వారి చిన్న ఈరన్న పైన మరణాయధం మెచ్చు కొడుకులతో దాడి చేసిన సంఘటన వడ్డేపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన గురువారం వెలుగు చూసింది. ఈ ఘటన పైన స్థానిక పోలీస్ ఎస్ఐ అధికారి, జి, మహేష్ తెలిపిన వివరాల మేరకు ఇలా.. మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మలయనూరు గ్రామపంచాయతీ లోని వడ్డె పాలెం గ్రామంలో ముద్దాయి చిన్న ఈరప్ప వారి ఈరన్న, వీరి చిన్నాన్న పాలక్క వారి చిన్న ఈరన్న పైన ఈనెల 8న ఉదయం 7:30 సమయంలో భూతగాధ విషయంలో ఘర్షణ పడ్డారు. ఈ దాడి ఘటనలో ఈరన్న చిన్న పాలక్క వారి చిన్న ఈరన్న పైన మెచ్చు కొడవలితో దాడి చేసి మెడ పైన నరికి చంపడానికి ప్రయత్నించగా, వెంటనే తన చిన్నాన్న తన చెయ్యి అడ్డం పెట్టగా తన రెండేళ్లకు కొడవలి తగిలి తీవ్ర రక్త గాయాలు అయ్యా యని పేర్కొన్నారు. తద్వారా ఈనెల 9న కుందుర్పి మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ అధికారి జి మహేష్ కు పాలక్కవారి ఈరన్న ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు 109 (1) భారతీయ న్యాయ సంహిత ,బి,యన్,యస్, 15/2026 ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ముద్దాయి ఈరన్న పరారి అయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం ముద్దాయి ఆచూకిని ఆరా తీసి గుర్తించి అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు. ముద్దాయిని కళ్యాణదుర్గం రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు విలేకరులకు తెలిపారు.

# తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలను జయప్రదం చేయండి

## - ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి మండల కన్వీనర్ ప్రసాద్ పిలుపు



**గాండ్లపెంట ఫిబ్రవరి 12 మనంన్యూస్:** గాండ్లపెంట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తిమ్మమ్మ మర్రిమాను తిరుణాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14,15,16 తేదీలలో తిమ్మమ్మ మరి మనం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు తిమ్మమ్మ కథ కార్యక్రమం, ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రథం మహోత్సవాము , రుద్రాభిషేకం నిర్వహించనున్నరూ. ఈ తిరుణాలకు మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తిమ్మమ్మ మర్రిమాను ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి మండల కన్వీనర్ ప్రసాద్ సింగల్ విండో ప్రెసిడెంట్ రామాంజులు రెడ్డి సర్పంచ్ చంద్రశేఖర, శివప్ప నాయుడు అక్రమ భాష ఆనంద్, సికిందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రత్నాల పల్లిలో నగలచోరీ

**నల్లచెరువు ఫిబ్రవరి 12 మనం న్యూస్ :**

నల్లచెరువు మండలం రత్నాలపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోరీ ఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం,అల్లు గుండు గ్రామ సర్పంచ్ రాజేశ్వరి కోడలు డెలివరీ కారణంగా బెంగళూరుకు వెళ్లి ఉండగా, ఇల్లు ఖాళీగా ఉన్నట్లు గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు కిటికీ కడ్డీలను తొలగించి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న చెవి దిద్దులు, రెండు బంగారు ఉంగరాలు, వెండి మొలతాడు మరియు రూ. 16,000 నగదును అపహరించి పరారయ్యారు. ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో చోరీల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్. ఐ మక్బూల్ బాషా ప్రజలకు సూచించారు.





# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**కదిరి ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దుచేసి రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు డిమాండ్ చేశారు గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కదిరిలో సిఐటియు ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల నాయకులతోభారీ ర్యాలీ నిర్వహించారు ఈ ఈ ర్యాలీ కదిరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు భారీ ర్యాలీతో వెళ్లి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు కదిరి పట్టణ కార్యదర్శి బాబ్ జాన్ మాట్లాడుతూ..కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసి .బ్రిటిష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జగన్మోహన్ శాంతి భాయ్ బ్యాంకు ఉద్యోగులు హేమ సుందర్ రెడ్డ విష్ణువర్ధన్ రెడ్డి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, ప్రమీల, ఎలిజిబిత్ రాణి, లక్ష్మీదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, అంజనమ్మ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాల్, జనార్ధన్, బాలకృష్ణ, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు శివ ప్రసాద్, ఫక్రుద్దీన్, కొండయ్య, రైతు సంఘం నాయకులు శివన్న, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, సిఐటియు నాయకులు రామ్మోహన్, ఫాజిల్, సుధాకర్, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ సమాఖ్య నిరసన

**పుట్టపర్తి ఫిబ్రవరి 12 మనం న్యూస్:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏ ఎస్ జి ఎఫ్ఐజి వారి పిలుపు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా జేఏసీ, ఎన్జీజివో అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏఐఈజీఎఫ్ వారు నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం, కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయం నందు నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. సత్యసాయి జిల్లా జేఏసీ చైర్మన్,ఎన్జీజీఓ'స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగా రామ్మోహన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ అధ్యర్యంలో ఈ నిరసన తెలిపారు. కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, వేతన సవరణ అమలు చేయాలని, పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు చేయాలని,పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరించాలని,పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ పెన్షన్ అమలుపరచాలని, పి ఎస్ యు లు ఁ సొసైటీలలోని ఉద్యోగులకు 62 సంవత్సరాలకు పదవీ విరమణ పెంచాలని, ఎన్ హెచ్ ఎం విధానంలో పనిచేస్తున్న సిహెచ్ఓ/ స్టాఫ్ నర్స్ ఇతర ఉద్యగులను రెగ్యులైజ్ చేయాలని, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో 57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీఓ' సత్యసాయి జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్,సహాధ్యక్షులు ఈశ్వరప్ప, కోశాధికారి ఈశ్వర్,ఉపాధ్యక్షులు గాఫూర్ , జనార్ధన, రాజేశ్వరి, సహాయ కార్యదర్శులు రాజేష్ , జయంతి, సత్యసాయి తాలూకా అధ్యక్షుడు దేవేంద్ర, కార్యదర్శి సూర్యనారాయణ, సహ అధ్యక్షులు మురళీకృష్ణ, కోశాధికారి మల్లిఖార్జున రెడ్డి, ఉపాధ్యక్షులు శంకర్రావు కదిరి తాలూకా అధ్యక్షలు వేణుగోపాల్ రెడ్డి, శశి, బాషా, మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి, పరిమిల, సత్యవతి, ఎన్హెచ్ఎం అభిద్ బాషా, సునీత సిహెచ్ఓ లు సుమలత, మానస, సబిహా, శైలజా, పెన్షనర్స్ రెహమాన్, నాగార్జున శెట్టి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఇచ్చిన హామీలు

# అమలు చేయకపోతే ప్రతిఘటనే

## -యూ.టీ.ఎఫ్ నాయకులు

**పుట్టపర్తి, గోరంట్ల ఫిబ్రవరి 12 మనం న్యూస్:** ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రతిఘటన తప్పదని యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, యూ.టీ.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, సత్యసాయి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు దేవరకొండ.శ్రీనివాసులు, రమావత్ .రామకృష్ణ నాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం, 29 శాతం మధ్యంతర భృతి చెల్లింపు, పెండింగ్ డీ.ఏ లు, అరియర్స్ మంజూరు, సిపిఎస్ విధానం రద్దు తదితర ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ ఎదురుగా సమీపంలో యు.టి.ఎఫ్ తలపెట్టిన రణభేరి 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతాను ప్రారంభించారు. ఈ జాతాను యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీమతి దేవేంద్రమ్మ, రమణయ్య , సత్యసాయి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు ,రామకృష్ణ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ,గోరంట్ల మండలం లోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి మురళి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కృష్ణప్ప మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతన సవరణకు కొత్త పిఆర్సి కమిషన్ ను ప్రకటించాలని ,డిమాండ్ చేశారు. 29 శాతం ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్) వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ 4 డి.ఎలు విడుదల చేయాలన్నారు. 25 వేల కోట్ల రూపాయల మేరకు పేరుకుపోయిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డి ఎస్ సి- 2003 ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానంలోకి తీసుకోవాలని కోరారు. ఈ నెల 17న విజయవాడలో తలపెట్టిన రణభేరి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాంద్ భాషా ప్రధాన కార్యదర్శి నగేష్ గౌరవ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ట్రెజరర్ రామకృష్ణ సీనియర్ నాయకుడు శ్రీధర్ రావు రామాంజనేయులు క్రిష్టప్ప నరసింహులు నాగరాజు నారాయణరెడ్డి పాల్గొన్నారు.




# కలెక్టర్ దృష్టికి నల్లచెరువు- ఓరవాయి రహదారి సమస్య

## -అబ్దుల్ ఖాదర్

**నల్లచెరువు, ఫిబ్రవరి 12 మనం న్యూస్:** మండల కేంద్రం నల్లచెరువు నుండి ఓరవాయి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా వర్షపు నీరు నిల్వ సమస్యను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గురువారం మండల కేంద్రంలోని సచివాలయం--1లో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,ఆర్డిఓ వైవిఎస్ శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.అలాగే ఈ నిల్వ నీరు విజయలక్ష్మి కాలనీ వెనుక ప్రాంతానికి చేరి ఇళ్లలోకి చేరే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోందని, రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరితగతిన డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు.సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన అబ్దుల్ ఖాదర్‌కు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.



# నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కదం తొక్కిన కార్మికులు నాలుగు లేబర్ కోడుకి పాడేకట్టి శవ యాత్ర

### దేశ వ్యాప్త సమ్మెలో భాగంలో వినూత్న రీతిలో సమ్మె ర్యాలీ

### లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మికుల పక్షాన పోరాడుతాం--- సిఐటియూ

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 12 మనం న్యూస్:** పట్టణం లో నేడు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు సిఐటియూ,రైతు సంఘం,సిపిఎం నాయకులు కార్మికులతో కలసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శవ యాత్ర నిర్వహించారు...కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ,కార్మికుల హక్కులను పరిరక్షించాలని కార్మికులను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేస్తూ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏటీఎం నాగరాజు,అంగనవాడీ యూనియన్ అధ్యక్షురాలు శకుంతల, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిహెచ్ రాయుడు మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 2025 నవంబర్ -21 న దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ నామంలోకి తెచ్చింది 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ల ఒత్తిడితో పాలకవర్గం బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమల్లోకి తెచ్చింది కార్మిక వర్గాన్ని మరింత దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనేది వారి విధానం కార్మిక వర్గానికి ఇప్పుడున్న హక్కులను కూడా తొలగించడమే లేబర్ కోడ్స్ సారాంశం ఇప్పటివరకు కార్మిక చట్టాల్లో ఉన్న సారాంశాన్ని పిండి వదిలేసిన పిప్పి లేబర్ కోళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు లేబర్ కోడ్స్ గొప్పవని ప్రచారం యాడ్స్ ఖర్చు పెడుతున్నారు లేబర్ కోర్సులో ఒక్కటంటే ఒక్కటి కార్మికులకు ఉపయోగపడే అంశంగా ఉందా ?అని సవాల్ చేస్తున్నాం ఇప్పటివరకు వేతనాలు పెంచుకునే వ్యవస్థ త్రైపాక్షక విధానం లేబర్ కోడ్స్ రద్దయిందా లేదా లేబర్ కోడ్స్ లో ఒకే దేశం -ఒకే వేతనం- పేరుతో జాతీయ కనీస వేతనం రోజుకు 178 రూపాయలు ప్రకారం వేతనాలు పెరగకపోగా తగ్గాయి దేశంలోనే వేతనం కనీసం గా ఉన్న రాష్ట్రాన్ని కొలబద్ధంగా తీసుకున్నారు పని గంటలు 8 నుండి 12 కు మార్చారు ఓవర్ టైం కు అదనపు జీతం చెల్లించకుండా చేశారు ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే చాలు లేబర్ కోర్సు ప్రకారం కనీసం 100 మంది లేదా పది శాతం మంది కార్మికులు ఉండాలని మార్చారా లేదు పారిశ్రమలు లే ఆఫ్ లైక్ అవుట్ మూసివేతలకు 100 మంది కార్మికులు ఉన్న ప్రభుత్వం అనుమతులు ఉండాలి లేబర్ కోట్స్ ప్రకారం 300 మందిలోపు పారిశ్రమలకు అనుమతులు అక్కర్లేదు అంటే 85% పరిశ్రమల్లో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కంపెనీలు ఇప్పటివరకు ఈఎస్ఐ వర్తించాలంటే పదిమంది ఒక యాజమానికి కింద పని చేస్తుండాలి దానిని 20 మందికి లేబర్ కోడ్స్ లో మార్చారా లేదా ఒక కాంట్రాక్టర్ కింద ఇప్పటి వరకు 20 మంది కార్మికులు పనిచేస్తే ఈ ఎస్ ఐ -పి ఎఫ్ బోనస్ కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తిస్తాయి దాన్ని ఇప్పుడు 50 మందికి మార్చారు భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మికులకు ఏ చట్టం వర్తించదు కేంద్రం బిజెపి ప్రభుత్వం ఉపాధి పథకాన్ని ధ్వంసం చేసింది ఇప్పటివరకు గ్రామీణ పేదలకున్న ఉపాధి గ్యారెంటీ పోయింది ప్రాణాలు పోయినా అను విద్యుత్ యజమాని ప్రజల నష్టపరిహారం ఇవ్వనక్కర్లేదు అను విద్యుత్ చట్టాన్ని మార్చింది విద్యుత్ ప్రైవేట్, విత్తన సవరణ బిల్లు పార్లమెంట్లో చట్టం కావడానికి సిద్ధంగా ఉన్నాయి లేబర్ కోట్లు తనిఖీ



వ్యవస్థ నాశనం చేసింది కార్మికులకు శిక్ష యాజమానులకు రక్ష ఈ కోడ్స్ వల్ల లభించాయి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లో అమ్ముడుపోయింది మన రాష్ట్రంలో టిడిపి జనసేన వైసిపి కాంగ్రెస్ పార్టీలో పార్లమెంట్లో లేబర్ కోడ్ లకు అనుకూలంగా ఓటేశారు. ఇప్పుడు లేబర్ కోడ్స్ అమలు చేయడాన్నికి కూడా సిగ్గు లేకుండా కనపడడం లేదు కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా కార్మిక రైతాంగ విస్తృతంగా ప్రచారం చేయాలి అదేవిధంగా అంగన్వాడీ ఆశ వర్కర్లు కనీస పనికి కనీస వేతనం ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుంది రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారం చేయాలి అదేవిధంగా రైతులు పండించినటువంటి కనీస పంటకు కనీస గిట్టుబాటు ధర అందించి రైతులని ఆదుకోవాలి దానితోపాటు పారిశుద్ధ కార్మికులకు రాష్ట్రంలో నెలలు తరబడి జీతాలు లేక అర్ధ ఆకలితో కుటుంబాలు జీవనం గడుపుతున్నాయి వారికి వేతనాలు ఇవ్వాలి అదేవిధంగా ఈ జిల్లాలో సత్యసాయి వాటర్ వర్కర్స్ కు జీతాలు ఇవ్వడం లేదు కాంట్రాక్టర్లు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది...ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తున్నా కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో ఈ రోజు శవ యాత్ర లాగా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దే దించే వరకు పోరాడుతాం అని హెచ్చరించారు... కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్,సిఐటియూ మండల కార్యదర్శి రంగనాథ్,అంగనవాడీ యూనియన్ నాయకులు పాతక్క, విజయనిర్మల, సువర్ణ, వన్నూరమ్మ, శకుంతల,భాగ్యమ్మ, అపర్ణ, ద్రాక్షాయిణి, సువర్ణమ్మ, మారుతమ్మ, సుజాత, శారధ, అరుణజ్యోతి, ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు వన్నూరుస్వామి,నట్రాజ్, హమాలీ యూనియన్ నాయకులు రాజు,ఈశ్వర్,గోవిందప్ప,ఆటో యూనియన్ అశోక్,సిద్ధప్ప, శ్రీరామిరెడ్డి యూనియన్ నాయకులు వన్నూరుస్వామి,అల్లాబకాష్,సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి,బెళుగుప్ప రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి లు టి గణేష్ కె శ్రీనివాసులు రెడ్డి, కార్మికులు అన్ని మండలాల అంగనవాడీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల సమ్మెకు పలువురు మద్దతు.**

ఎ.పి.ఎన్జీఓ సంఘం కళ్యాణదుర్గం అధ్యక్షుడు తిరుపాలయ్య,కార్యదర్శి రాకేష్,నాయకులు జానీ,గంగరాజు,హనుమంతరాయుడు ( భోజన విరామంలో కార్మికులకు సంఘీభావం తెలిపారు) అలాగే వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శి చల్లా కిషోర్ ,ఎస్సీ ,ఎస్టీ,జేఏసి అధ్యక్షుడు యాటకల్లు చెలిమప్ప ఎమ్మార్పిఎస్ నాయకులు రాయుడు గారు తదితరులు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు.



## ఎస్సీ వర్గాల సమస్యలపై ఎస్సీ కమిషన్ సభ్యులు మంత్రికి వినతి

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** రాష్ట్రంలో ఉన్న ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులుకి వినతిపత్రం సమర్పించిన ఎస్సీ కమిషన్ సభ్యులు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులు ఎన్ టి రామాంజనమ్మ ,మేకల దాస్, డాక్టర్ గౌతమ్ బాబు,శ్రీపతి బాబు, రావాడ సీతారాంలు విజయ వాడలో మంత్రి డోల వీరాంజనేయులును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకాయి అందించి అభినందించారు,అగ్రవర్ణాల నుండి ఎస్సీలకు రక్షణ,ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారం,అర్హులైన ఎస్సీలకు ఇంటి స్థలాలు,పక్కా గృహాలు, స్మశాన వాటిక స్థలాల కేటాయింపు, ఆర్థికంగా సామాజికంగా ఆ దుకోవాలని వినతి పత్రం సమర్పించారు, ఇందుకు స్పందించిన మంత్రి తప్పకుండా ఎస్సీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎస్సీ కమిషన్ సభ్యులు తెలిపారు.

## భారత్ బంద్ పాక్షికం




**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** స్థానిక పట్టణంలో గురువారం భారత్ బంద్ పాక్షికంగా జరిగింది. అంబేద్కర్ కూడలిలో నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా 37 కోట్ల ఉద్యోగ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా హిందూపురం కార్మికులు కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కాలంలోనే ఎనిమిది గంటల పని విధానం కోసం ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలో పోరాటాలు త్యాగాలు రక్తం అర్పించి సాధించిన 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలు సమూలంగా మార్పు చేసి అందులో 17 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేవలం నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికుల యొక్క స్థితిగతులు మార్చే ప్రయత్నం కేంద్రంలో ఉండే బిజెపి మోడీ పాలనలో 21 నవంబర్ 20 25 లో పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది.దీనికి వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు పిలుపుమేరకు ఈ సమ్మెను జయప్రదం చేయడం జరిగింది. ఈ సమ్మెలో యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర కన్వీనర్ ఏ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, ఎస్ నారాయణ, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అధ్యక్షుడు బాబు ఫక్రుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటేశ్వరుడు, కె.రఘు, ఎస్ ఆంజనేయులు, కె.కగల్లప్ప, కే. కృష్ణ అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వివిధ కార్మిక, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలిపిన ఏపీజెఎసి శ్రీ సత్యసాయి జిల్లా శాఖ కమిటీ




**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** ఏపీ జేఏసీ అమరావతి శ్రీ సత్యసాయి జిల్లా శాఖ తరపున జిల్లా వ్యాప్తంగా నల్ల రిబ్బన్లు ధరించి గురువారం నిరసన చేపట్టడం జరిగింది. జిల్లా చైర్మన్ మైనుద్దిన్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఎన్ని అభ్యర్థనలు చేసిన సార్వత్రిక సమ్మెలు చేసిన అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడంతో అందుకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీజేఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి జివై పద్మనాభరావు , కార్మిక శాఖకు చెందిన అసోసియేట్ చైర్మన్ ఎన్ వి రమణారెడ్డి, బి లోకేష్ , వైస్ చైర్మన్లు బి సత్యనారాయణ , డి చౌడప్ప, కే శ్రీనివాసులు, రుక్మిణి , పి భార్గవ్ చౌదరి, సి షరీఫ్, టి మల్లికార్జున, సి రవీంద్రారెడ్డి మరియు శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు అందరూ ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఏపీ జేఏసీ లోని అన్ని అనుబంధ సంఘాల ఉద్యోగులు హాజరుకావడం జరిగింది.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



**గోరంట్ల ఫిబ్రవరి 12 మనం న్యూస్:** గోరంట్ల పట్టణం లోని అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ స్వగృహంలో దాతల సహ కారంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్మల విద్యాధరణి విచ్చేసి గర్భిణీలకు చీర, సారే పంపిణీ చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సభ్యులతో పాటు అన్నపూర్ణ ఆదినారాయణ, బైసాని శ్రీనివాసులు, ఓం ప్రకాష్, వృషభ దేవుడు, దేవాంగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రోడ్డు విస్తరణలో
# పూర్తి స్థలం కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం

### – మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్

**హిందూపురం టౌన్ (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషన్ నందమూరి బాలకృష్ణ నేతృత్వం లో 70 అడుగుల రైల్వే రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్న సంగతి తెలిసిందే,ఇటీవల డెబ్బై అడుగులో రోడ్డు విస్తరణ లో పూర్తిగా స్థలం కోల్పోయి వారికి గతంలో మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయించిన ప్రకారం మున్సిపల్ పరిధిలో గల మున్సిపల్ ఖాళీ స్థలంలో 10ఐ10 అడుగుల స్థలాన్ని వారు కేటాయించే విధంగా నిబంధనలు కు లోబడి వారికి అప్పగించే విధంగా జరిగిన కౌన్సిల్ నిర్ణయాన్ని అమలుపరుస్తూనే రోడ్డు తుది విస్తరణలో మిగిలిన వారందరినీ గుర్తించి వారికి స్థలం ఇచ్చేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ కమిషనర్ మల్లికార్జునలు స్థల పరిశీలనలు చేశారు. హిందూపురం నూతన మార్కెట్ కాంప్లెక్స్ మరియు పరిగి రోడ్ లోని కొంత భాగం అలాగే ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న స్టేట్ బ్యాంక్ భవనం అనుకొని ఉన్న ఖాళీ స్థలం వంటివి గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ చైర్పర్సన్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారిని గుర్తించడం జరుగుతుందని వారందరీ రికార్డులు పరిశీలించిన తర్వాత ఎంతమంది లబ్ధిదారులు ఉంటే వారందరికీ 10ఐ10 అడుగుల స్థలాన్ని లాటరీ పద్ధతిలో ఇస్తామని తెలిపారు. అలాగే మిగిలిన లబ్ధిదారులుకు టిడిఆర్ బండ్లు ను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.



# నాలుగు లేబర్ కోడ్ లను తక్షణం రద్దు చేయాలి

### – సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్




**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 12 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల తోపాటు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తక్షణం రద్దు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణం టీ సర్కిల్ లో జరిగిన ర్యాలీ, నిరసన కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడం దుర్మార్గమన్నారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందం దేశంలోని రైతులకు శాపంగా మారిందని దానిని తక్షణం రద్దు చేయాలన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు అన్నారు. పాత చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లు 2025ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చడం దుర్మార్గమని, అన్ని రంగాలలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండల కార్యదర్శి లు నాగరాజు నాయక్, ఆంజనేయులు ఏఐటియుసి నాయకులు బుడెన్, సల్లవుద్దిన్, రఘువీర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, వెంకటేశులు ఆటో యూనియన్ నాయకులు రియాజ్. వీధి విక్రయ సంఘం నాయకులు తిమ్మప్ప, సునీల్, శీనా ఏఐటియుసి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని కాగానపల్లి వ్యక్తి మృతి

**గోరంట్ల ఫిబ్రవరి 12 మనం న్యూస్:** తన కుటుంబ జీవనం కోసం చేస్తున్న ఉద్యోగంలో ఓవర్ డ్యూటీకి వెళుతూ మార్గమధ్యంలో ప్రమాదానికి గురై పోయి ఒక వ్యక్తి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాద సంఘటనలో గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ పరిధిలోని కాగానపల్లి గ్రామానికి చెందిన రమేష్(35) దుర్మరణం పాలయ్యడు. మృతునికి భార్య లత తోపాటు ఒక ఏడాది వయసు గల కుమారుడు గగన్ ఉన్నాడు. వివరాల్లోకెళితే కాగానపల్లి గ్రామానికి చెందిన రమేష్ గత కొంతకాలంగా చిలమత్తూరు మండలం కోడూరు వద్దగల మేడా ఇంటెక్స్ ప్రవేట్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తూ వస్తున్నాడని, అయితే రోజువారి విధి నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం గురువారం నాకు ఓవర్ డ్యూటీ ఉందని ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనంలో బయలుదేరి వచ్చాడని మార్గమధ్యంలోని పాపిరెడ్డిపల్లి బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలంలో తీవ్రంగా గాయపడ్డ రమేష్ ను హుటాహుటిన 108 ద్వారా గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ మృతి చెందినట్లు స్థానిక డాక్టర్ తేజస్విని నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని వాస్తవ విషయాల కోసం దర్యాప్తు ప్రారంభించారు.





## రైతులకు క్రాప్ రిజిస్ట్రేషన్
# ఆఖరి గడువు ఫిబ్రవరి - 28

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 12:** స్థానిక మండల పరిధిలోని పోచనపల్లి గ్రామము నందు గురువారం పుట్టపర్తి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య పంట నమోదు రైతు చేసుకొనే సదుపాయం గురించి వివరించడం జరిగింది.ఆ గ్రామం శివలింగప్ప పొలంలో మొక్కజొన్న మరియు రాగి పంటలలో పంట నమోదును పరిశీలించారు.మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమమెక్టిన్ బెంజోయెట్ (80 గ్రాములు ఎకరానికి) 0.4 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియచేశారు. అలాగే ప్రతి రైతుకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చివరి తేదీ ఫిబ్రవరి 28 వరకు ఉన్నదని సంబంధిత రైతు సేవా కేంద్రం పరిధిలో వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాజేష్ ,రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.